పిల్లలకు అల్బెండజోల్ తప్పనిసరి..

పదవీ బాధ్యతల స్వీకరణ

శంషాబాద్ డీసీపీ రాజేశ్

శంషాబాద్ రూరల్, జూన్ 20 : శంషాబాద్ డీసీపీగా రాజేశ్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శంషాబాద్ జోన్ పరిధిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు సేవలందించడం కోసం పోలీసులు పని చేస్తారని తెలిపారు. పోలీసుల విధులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించినా సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని వివరించారు. శంషాబాద్ డీసీపీగా పని చేసిన నారాయణరెడ్డి బదిలీపై వెళ్లారు. కొత్తగా డీసీపీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రాజేశ్‌కు పోలీసులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో శంషాబాద్ అడిషినల్ డీసీపీ రాంకుమార్, ఏసీపీ శ్రీనివాస్‌రావు, సీఐలు బాల్‌రాజు, నరేందర్‌రెడ్డితో పాటు పలువురు ఉన్నారు.

ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించవచ్చు..



ఖైరతాబాద్, జూన్ 20 : ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం చిత్తశుద్ధితో వ్యవహరిస్తే ట్రాఫిక్ సమస్యను పరిష్కరించవచ్చని రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ కేవీకే రెడ్డి అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ సమస్యలు, పరిష్కారమార్గాలు, ఇంధనం పొదుపు తదితర అంశాలతో కూడిన 'ది గ్రేట్ ఇండియన్ ట్రాఫిక్' అనే పుస్తకాన్ని రాశానని తెలిపారు. నగర పోలీస్ కమిషనర్‌ను కలిసి పుస్తకం విశేషాన్ని వివరించానన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారమార్గాలను సూచించే ఈ పుస్తకం ప్రతి ఒక్కరికి ఉపయోగపడుతుందన్నారు.

నట్టల నివారణ మందుల పంపిణీలో పలువురు

జూబ్లీహిల్స్, జూన్ 20 : చిన్నారుల్లో రక్తహీనత లోపాలు ఉండకుండా ఏడాదిలో కనీసం రెండుసార్లు నట్టల నివారణ మందులు వేయాలని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, యూసుఫ్‌గూడ డివిజన్ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ఆధ్వర్యంలో గురువారం నేషనల్ డీ వార్మింగ్ డే కార్యక్రమాన్ని యూసుఫ్‌గూడలో ప్రారంభించి.. పిల్లలకు మందులు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకులు సంతోష్ ముదిరాజ్, నర్సింగ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

- చిన్నారులు బలంగా ఉండేందుకు బాల్యదశలో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు విధిగా వేయాలని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రహ్మత్‌నగర్ డివిజన్ కార్మిక నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో, బస్తీ దవాఖానలో ఎన్‌డీడీ కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు మందులు వేశారు.
- బాల్యం నుంచే రక్తహీనతకులోనై రోగాల బారిన పడకుండా చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలని వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ పేర్కొన్నారు. వెంగళరావునగర్ డివిజన్‌లో ఎన్‌డీడీ కార్యక్రమాన్ని ప్రారంభిం చి పిల్లలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు.
- 1 నుంచి 19 ఏండ్ల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయాలని శ్రీరాంనగర్ ఎస్పీహెచ్ఓ అనురాధ పేర్కొన్నారు. జవహర్‌నగర్ పాఠశాలలో ఎన్‌డీడీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.
- హిమాయత్‌నగర్ : ఆరోగ్యవంతమైన జీవితాన్ని పిల్లలకు అందించేందుకు నులి పురుగులు సంక్రమించకుండా తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేయించాలని హిమాయత్‌నగర్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి, బొగ్గులకుంట యూపీహెచ్ఎస్ వైద్యాధికారిణి డాక్టర్ అనూష అన్నారు. నులి పురుగుల దినోత్సవం సందర్భంగా గురువారం కింగ్‌కోఠిలోని సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీచేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు జి.రామన్‌గౌడ్, మహేశ్, స్కూల్ ప్రిన్సిపాల్ రెబిక్కా విలియం మన్స్, ఇన్‌చార్జి వై.వి.రెడ్డి, వైద్యసిబ్బంది యేసులత, జయలక్ష్మి, స్వప్న పాల్గొన్నారు.

బంజారాహిల్స్ రోడ్ నం. 7లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

విద్యార్థులకు అవగాహన..

బండ్లగూడ, జూన్ 20: అంతర్జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను నులిపురుగల నివారణకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అమృత, అరుణ, రమ, ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి, ఉపాధ్యాయులు రవికుమార్, కవిత, సత్య, శీతల్, మదన్‌కుమార్, రవి, కృష్ణ పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో రాణిస్తారు : జడ్పీటీసీ తన్వీరాజు

శంషాబాద్ రూరల్, జూన్ 20 : విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో రాణిస్తారని శంషాబాద్ జడ్పీటీసీ నీరటి తన్వీరాజు తెలిపారు. గురువారం శంషాబాద్ మండలంలోని కవ్వగూడ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఆరోగ్యంగా ఉండే విధంగా సంబంధిత అధికారులు చొరవతీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో రాంరెడ్డి, వైద్యాధికారి దివ్య, కవ్వగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఖలీల్, ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, అల్‌భట్, సబిత, అంజలి, విజయలక్ష్మి, కృష్ణవేణి, ఆశవర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో జడ్పీటీసీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

- బంజారాహిల్స్ : జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా వెంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధిలోని బంజారాహిల్స్ రోడ్ నం. 7లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి గురువారం ప్రారంభించారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే నులిపురుగులను నివారించాలని, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించి ప్రతి ఒక్కరికి మాత్రలు వేసేలా చూసుకోవాలని సూచించారు.
- ఖైరతాబాద్ : ఖైరతాబాద్‌లోని ప్రభుత్వ నిషూల్క్ ప్రభాత్ హైస్కూల్‌లో జాతీయ నట్టల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అల్బెండజోల్ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

27న మాప్ అప్ డే..

గురువారం నిర్వహించిన ఎన్‌డీడీ కార్యక్రమంలో మందులు వేసుకోలేని చిన్నారులు, విద్యార్థులు ఈనెల 27న నిర్వహించే మాప్ అప్ డే కార్యక్రమంలో నట్టల నివారణ మం దులు తప్పనిసరిగా వేసుకోవాలని ఎస్పీహెచ్ఓ డాక్టర్ రేవతి పేర్కొన్నారు. గురువారం అమీర్‌పేట్ క్లస్టర్ పరిధిలోని యూసుఫ్‌గూడలో ఎన్‌డీడీ కార్యక్రమాన్ని పరిశీలించి చిన్నారులకు మందులు పంపిణీ చేశారు. అనారోగ్య కారణాలు, పాఠశాలకు హాజరుకాలేని విద్యార్థుల కోసం వచ్చే గురువారం 100 శాతం పూర్తికాని అన్ని కేంద్రాల్లో ఎన్‌డీడీ 'మాప్ అప్ డే' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

యూసుఫ్‌గూడలో అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్

కింగ్‌కోఠిలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేస్తున్న మహాలక్ష్మి

రహ్మత్‌నగర్‌లో అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

వెంగళరావునగర్‌లో కార్పొరేటర్ దేదీప్య విజయ్...

కవ్వగూడ ప్రభుత్వ పాఠశాలలో జడ్పీటీసీ తన్వీరాజు ..



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ భవనంలో సామగ్రిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

త్వరలో మున్సిపల్ భవనం ప్రారంభం

ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

బండ్లగూడ, జూన్ 20 : ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి ఒకచోట నుంచే ప్రజలకు మంచి పరిపాలన అందించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూతన మున్సిపల్ భవన నిర్మాణాలకు చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నూతన భవనాన్ని గురువారం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలోని అన్ని గదులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ..12కోట్ల 80లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మున్సిపల్ భవనాన్ని త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. నాటి ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో ప్రజలకు మంచి పాలన అందించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శరత్‌చంద్ర, డీఈఈ యాదయ్య, రాజు, మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, కార్పొరేటర్ సాగర్‌గౌడ్, సురేశ్‌గౌడ్, మల్లేశ్‌యాదవ్, పాపయ్య యాదవ్, చేవెళ్ల యాదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డిపోను లాభాలబాటలో నడపడానికి కృషి చేయాలి

రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపోలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో గెలుపొందిన వారికి నగదు బహుమతులను అందజేసిన రాజేంద్రనగర్ ఆర్టీసీ డీఎం శ్రీనాథ్‌రెడ్డి

బండ్లగూడ, జూన్ 20 : రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపోలో 'లక్షే లక్ష్యం' కార్యక్రమంలో భాగంగా గురువారం ఉద్యోగులకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారిని సన్మానించి అభినందించారు. గత నెలలో నిర్వహించిన 'లక్షే లక్ష్యం' కార్యక్రమంలో భాగంగా గెలుపొందిన వారికి ప్రగతి చక్ర అవార్డులతో పాటు నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిపోను లాభాల బాటలో నడపడానికి ఉద్యోగులు అందరూ తమ వంతు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రవికుమార్, మెకానికల్ ఇంజినీర్ నీలిమ, ఎస్‌టీఐ సుశీల, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం

దుండిగల్, జూన్ 20: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ప్రగతినగర్, నిజాంపేటల్లో హిందూ సామ్రాజ్య దినోత్సవం గురువారం నిర్వహించారు. ఛత్రపతి శివాజీ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేశారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం శివాజీ చేసిన అసమాన సేవను గురించి స్మరించుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు, వెంకటేశం, నాగి శెట్టి శేషారావు, బేతి రాజారెడ్డి, నరేంద్రచౌదరి, రామచంద్రనాయక్ పాల్గొన్నారు.

రసాభాసగా మణికొండ కౌన్సిల్ సమావేశం

- తప్పుడు బిల్లులు పెట్టారంటూ మెజార్టీ సభ్యుల ధ్వజం
- రూ.24.68 కోట్లతో కొత్త పనులకు తీర్మానాలు

మణికొండ మున్సిపాలిటీ సిబ్బందికి రెయిన్ కోట్లను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు

మణికొండ, జూన్ 20 : సొంత లబ్ధియే లక్ష్యంగా నిధులను వెచ్చించారంటూ.. తక్షణమే వెచ్చించిన నిధులపై ఆడిట్ చేపట్టాలంటూ మణికొండ మున్సిపాలిటీ మెజార్టీ సభ్యులు ధ్వజ మెత్తారు. గురువారం మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశం రసాభాసగా కొనసాగింది. గత కొన్నిరోజులుగా మున్సిపాలిటీ కౌన్సిల్‌లో టేబుల్ ఎజెండా అంటూ కోట్లాది నిధులను దారి మళ్లీస్తున్నా అధికార యం త్రాంగం నిద్రావస్థను వీడటం లేదని మెజార్టీ కౌన్సిలర్లు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అనేక పనుల్లో తప్పుడు బిల్లులు పెట్టి నిధులను కాజేశారని, వీటిపై తర్వలోనే ఆడిట్ చేపట్టి ప్రజాక్షేత్రంలో వెల్లడించాలని మెజార్టీ కౌన్సిలర్లు అధికారులపై విరుచుకుపడ్డారు. మున్సిపాలిటీలో ఏకపక్ష నిర్ణయాలతో ప్రజాసొమ్ము పక్కదారి పట్టిస్తుండటంపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తంచేశారు. కౌన్సిల్ సమావేశం జరపకుండానే తైబజారు వేలం పాటను వేశారని.. తక్షణమే ఆ వేలం పాటను రద్దుచేయాలన్నారు. అనంతరం ముస్సిపల్ సిబ్బందికి రెయిన్‌కోట్లు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో రూ.24.68కోట్ల నిధుల్లో సీసీరోడ్ల మరమ్మతు కోసం రూ.88 లక్షలు, కొత్త బీటీ రోడ్ల కోసం రూ.50లక్షలు, మరమ్మతుల కోసం రూ.కోటి ఆరులక్షలు, ఎలక్ట్రికల్ పనుల కోసం రూ.45.5లక్షలు, కమ్యూనిటీ హాల్స్ మిగులు పనుల కోసం రూ.కోటి 64లక్షలు, ఎస్‌డబ్ల్యూడీ కొత్త లైన్ల కోసం రూ.2కోట్ల 45లక్షలు, వివిధ పనుల నిర్వహణ కోసం రూ.కోటి 51లక్షలు కేటాయింపులకు కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు అధికారులు వెల్లడించారు. మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఫ్లోర్‌లీడర్ రామకృష్ణారెడ్డి , డీఈ దివ్య జ్యోతి, మేనేజర్ రమేశ్, టీపీఓ సంతోషిసింగ్, అధికారులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో సెల్లార్ల తవ్వకాలు పట్టని అధికారులు

బండ్లగూడ,జూన్ 20: వర్షకాలంలో సెల్లార్లు తవ్వితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రభుత్వం సెల్లార్ల తవ్వకాలను నిలిపివేస్తూ నిబంధనలు తీసుకువచ్చింది. అయితే.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్‌ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్య వైఖరితో కొందరు సెలార్ల తవ్వకాలు చేపడుతున్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం వర్షకాలంలో సెల్లార్లు తీస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నా బిల్డర్లు,అధికారులు పట్టనట్లుగా వ్యవరిస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలో సెల్లార్ల తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు విచ్చలవిడిగా సెల్లార్ల తవ్వకాలకు అనుమతులు ఇస్తుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సెల్లార్ల తవ్వకాలపై అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజా ప్రతినిధులు సైతం వాపోతున్నారు. దీనిపై కమిషనర్ శరత్‌చంద్రను వివరణ కోరగా.. నిర్మాణదారుడికి సెల్లార్ తవ్వుకునే అనుమతులు ఉంటే పక్కవారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా నిర్మాణాలు చేసుకోవచ్చని అన్నారు.

యువకుడి ఆత్మహత్య

కుత్బుల్లాపూర్, జూన్ 20: మద్యానికి బానిసై పురుగుల మందుతాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం.. అంగడిపేట్ సుగుణమ్మకాలనీకి చెందిన పిల్లి వీరబాబు(35) డ్రైవర్. వీరబాబుకు మరో మహిళతో అక్రమ సంబంధం ఉండగా భార్య శాంతి నిలదీయగా గొడవలు జరిగేవి. మనస్తాపానికి గురైన వీరబాబు మద్యానికి అలవాటు పడ్డాడు. ఈనెల 18న శాంతి తన కొడుకు విజయవాడలోని ఓ పాఠశాల నుంచి టీసీ తీసుకొచ్చేందుకు వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో వీరబాబు పురుగుల మందు తాగాడు. గాంధీకి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు.

పేదలకు కొండంత అండగా బీఆర్ఎస్

- ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్
- 40 మంది లబ్ధిదార్లకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



చెక్కులు అందుకున్న ఎర్రగడ్డ డివిజన్ మహిళలతో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

ఎర్రగడ్డ, జూన్ 20: బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితో పాటు పేదలకు ఎంతో మేలు జరిగిందని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. గురువారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి 40 మంది లబ్ధిదార్లకు ఎర్రగడ్డలో ఆయన చెక్కులు అందజేశారు. ఇందులో ఎర్రగడ్డ డివిజన్‌కు చెందిన 24 మంది, వెంగళరావునగర్ డివిజన్‌కు చెందిన 16 మంది ఉన్నారు. సుల్తాన్‌నగర్ షంషేర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడు తూ.. అర్హులైన పేదలందరికీ లబ్ధిచేకూరాలన్న సదుద్దేశంతో పలు సంక్షేమ పథకాలను కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దిగ్విజయంగా అమలుపర్చిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని.. ముమ్ముందు ఆయా స్థలాలు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఎర్రగడ్డ డివిజన్ లబ్ధిదార్లకు జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఖైరతాబాద్ మండల డిప్యూటీ తాసీల్దార్ నవీన్, ఆర్ఐ కిరణ్, డివిజన్ అధ్యక్షుడు సంజీవ, జావిద్, అజీమ్, నర్సింగ్‌రావు, బాలకృష్ణ, తరుణ్, బాలు, కల్యాణి, నర్సింగ్, జులేఖా, తదితరులు పాల్గొన్నారు. వెంగళరావునగర్ డివిజన్ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులతో పాటు కార్పొరేటర్ దేదీప్య, విజయ్ ముదిరాజ్, శ్యామ్‌రావు, ఆంజనేయులు యాదవ్, వేణు, అంబటి రామకృష్ణ, మహబూబ్, నర్సింగ్‌రావు, వాణి, సుజాత పాల్గొన్నారు.

విద్యారంగంపై సమీక్ష నిర్వహించాలి

ఖైరతాబాద్, జూన్ 20 : రాష్ట్రంలో విద్యారంగం నిర్లక్ష్యానికి గురైందని, తక్షణమే ప్రభుత్వం సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్ము ఉదయ్‌కుమార్ కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అనేక పాఠశాలల్లో మౌలిక వసతులు లేవని, వసతి గృహాల్లో నాణ్యతలేని ఆహారం పెడుతున్నారని, ఇలాంటి సమస్యలెన్నో విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. పదోన్నతులు, బదిలీల విషయంలో ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని, రేవంత్ సర్కారు ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిని కలిసేందుకు ప్రయత్నిస్తే ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ప్రజా పాలన అందిస్తానని చెప్పిన సీఎం ప్రజలను కలవకపోతే ఎలాగా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా విద్యారంగంలో ఉన్న సమస్యలు తీర్చిప్రభుత్వ విద్యను కాపాడాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఉదయ్ కుమార్

విద్యార్థినులు అనుకున్న లక్ష్యాలను సాధించాలి

సెమినార్‌లో మాట్లాడుతున్న వక్త

మణికొండ, జూన్ 20: విద్యార్థినులు అనుకున్న లక్ష్యాలను సాధించుకునేందుకు ముందుగానే నిర్దేశించుకోవాలని జేసీఐ లైఫ్ స్కిల్ కోచ్ గీతారాణి కల్లెం అన్నారు. డబ్ల్యూడీసీ, ఎంజీఐటీ, వై కనెక్ట్, బ్రాండ్ టచ్, అనలిటిక్స్ విభాగం సహకారంతో విద్యార్థినుల కోసం పరిశుభ్రత, వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై గురువారం సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేసీఐ లైఫ్ స్కిల్ కోచ్ గీతారాణి కల్లెం హాజరై మాట్లాడుతూ.. లక్ష్యాన్ని నిర్దేశించడంలో విద్యార్థినులకు సాధికారత కల్పించడం, సమాజంలో తమ కంటూ ఒక బ్రాండ్ ఇమేజ్‌ని సృష్టించుకోవడం తప్పనిసరి అని అన్నారు. విద్యార్థినులు తమ కెరీర్‌లో నమ్మకంగా, విజయవంతమయ్యేలా తనను తాను తీర్చిదిద్దుకోవడంలో వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనాభాకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టండి

జూబ్లీహిల్స్, జూన్ 20 : రహ్మత్‌నగర్‌లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని.. డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం బ్రహ్మశంకర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన 'స్థానిక సమస్యల పరిష్కారం'.. కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. డివిజన్ అభివృద్ధికి ప్రమాణికంగా మారనున్న రోడ్డు వెడల్పు కార్యక్రమానికి అధికారులు శ్రీకారం చుట్టాలని కోరారు. వివిధ రకాల ఆటలు, క్రీడలతో యువతను సన్మార్గంలో నడిపించేందుకు ఎస్సీఆర్ హిల్స్ మైదానాన్ని అభివృద్ధి చేసి ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. డివిజన్‌లో గణనీయంగా విస్తరించిన బస్తీలను దృష్టిలో ఉంచుకుని ఎన్ఎస్‌బీ నగర్ నుంచి కార్మికనగర్ వరకు డ్రైనేజీ లైన్ల విస్తరణ చేపట్టాలని సూచించారు. ఇంద్రానగర్, బ్రహ్మశంకర్ నగర్‌లలో కొత్తగా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని అన్ని బస్తీల నుంచి ప్రజలు పాల్గొని రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్, ఈఈ రాజ్ కుమార్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ రాణి, స్ట్రీట్ లైట్స్ ఈఈ మల్లికార్జున్, రాజు, యూబీడీ మేనేజర్ యూసుఫ్ పాషా, ఎంటమాలజీ ఏఈ సావిత్రి, వాటర్ వర్క్స్ మేనేజర్‌లు రాజేందర్, శ్రీనివాస్, సూర్యప్రకాశ్, శానిటేషన్ సూపర్‌వైజర్ విజయ్ కుమార్, డిప్యూటీ ఈఈ శ్రీరాములు, ఏఈ భరత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వణిధర్, తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక సమస్యల పరిష్కారం'.. కార్యక్రమంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 20: ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నానని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి డివిజన్ పరిధిలోని వాంబేకాలనీ, బృందావన్ కాలనీ, బాలాజీనగర్, తదితర ప్రాంతాల్లో ఆయన గురువారం పర్యటించారు. డ్రైనేజీ పైపులైన్ వ్యవస్థ, నూతన సీసీ రోడ్డు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని స్థానిక ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడంతో పాటు వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయా ల కల్పనే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ నర్సింహామూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, జలమండలి మేనేజర్ జజియా, వర్క్ ఇన్‌స్పెక్టర్ వినయ్, డివిజన్ అధ్యక్షుడు అడికే జనార్దన్, రఘునాథ్, హనుమంత్ రెడ్డి, శేషిరెడ్డి, మధు, రవి పాల్గొన్నారు.

వాంబే కాలనీలో స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

ఆలయాల అభివృద్ధి పనులు చేపడుతాం..

దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని మైలార్‌దేవ్‌పల్లి డివిజ